# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 145 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 23 మే 2025


## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం




2లో

## ఈ-డ్రైవ్ పథకం కింద 11వేల బస్సుల పంపిణీ




2లో



### పాకిస్థాన్‌ను మోకాళ్లపై

# కూర్చోబెట్టాం

- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం
- సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతలు
- మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ
- రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం

**జయపుర, 22(పిసిడబ్ల్యూ న్యూస్):**మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రపంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా

వివరాలు 2లో

### నేను ఎలాంటి తప్పు చేయలేదు:

# సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):**ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ తనపై పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవాలని, తానేం తప్పు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టుకు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించారని గతంలో నమోదైన కేసులో గురువారం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల కోడ్ బ్రేక్ చేశారని మెదక్, బేగంబజార్, నల్గొండ, మెదక్ పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని ఆయన చెప్పారు.పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ తప్పుడు కేసులు పనమోదు చేసినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. రేవంత్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న కోర్టు జూన్ 12న తీర్పు ప్రకటిస్తామని పేర్కొంది. కాగా, ముఖ్యమంత్రి హెూదాలో కోర్టుకు హాజరు కావడం రేవంత్ రెడ్డికి ఇది రెండోసారి.మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశిం చడంతో ఫిబ్రవరి 20వ తేదీన సిఎం హెూదాలో మొదటిసారి కోర్టుకు సిఎం హాజరయ్యారు.

---

### ప్రభుత్వ పథకాలకు


# చేయూతనివ్వండి

- రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి
- యువతను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన

వివరాలు 2లో



## కృష్ణా నుంచి ఎపి, తెలంగాణ

# అవసరాలకు నీరు

- ఆదేశాలు ఇచ్చిన కృష్ణాయాజమాన్య బోర్డు

## పాలకుర్తి ఎంఎల్‌ఎ యశస్విని రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ



### బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు

# కనబడుతోంది

- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్



**కరీంగనర్,22(పిసిడబ్ల్యూ న్యూస్):** గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నా రని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు.

వివరాలు 2లో

---



### కాళేశ్వరంను బాంబులు పెట్టి

# పేల్చారేమో..?

- కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో
- కెసిఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు
- వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు
- అందాల పోటీలతో దుబారా ఖార్చులు
- సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు
- పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళే శ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు.ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరు లాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత

వివరాలు 2లో



### తెలంగాణలో వేగంగా

# అభివృద్ధి పనులు

- ప్రభుత్వం సహకరిస్తే.. మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి

**హైదరాబాద్,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబో తున్నారని తెలిపారు. దేశంలో 1,300

వివరాలు 2లో



## కృష్ణా నుంచి ఏపి, తెలంగాణ అవసరాలకు నీరు

### - ఆదేశాలు ఇచ్చిన కృష్ణాయాజమాన్య బోర్డు

**హైదరాబాద్,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు, సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఏపీ అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## పాలకుర్తి ఎంఎల్ఏ యశస్విని రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ



**హైదరాబాద్,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి కాంగ్రెస్ ఎంఎల్ఏ యశస్విని రెడ్డి, అత్త ఝాన్సీ రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డితో పాటు ఆమె భర్త రాజేందర్ రెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డి 2017లో తొర్రూరు మండలం గుర్తూరు గ్రామం లో 75 ఎకరాల భూమిని కొన్నారు. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భూమి కొనుగోలు చేసిందని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి పాస్ బుక్ మంజూరు చేశారని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సిసిఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లకు సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. భూమి విషయంలో విచారణ పూర్తి చేసి నివేదికను అందించాలని ఇడి జాయింట్ డైరెక్టర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఝాన్సీ రెడ్డి అత్త. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ పక్కా ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దింపేందుకు ప్లాన్ చేసింది. అయితే చివరి నిమి షంలో ఝాన్సీ భారత పౌరసత్వంపై వివాదం చెలరేగింది. ఆమె ఎన్ఆర్ఐ పౌరసత్వం కారణంగా సమస్యలు వస్తాయని భావించి కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. ఎర్రబెల్లిపై ఆమె విజయం సాధించారు. ఇక చాలా ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లిన ఝాన్సీ రెడ్డి అక్కడ ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఫౌండర్, ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ చైర్‌గా వ్యవహరించారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు పలు బిజినెస్‌లు చేశారు. అనంతరం తెలంగాణ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నికలకు చాలా కాలం క్రితమే స్వస్థలం పాలకుర్తికి వచ్చిన ఆమె.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం

### - మరోమారు కెసిఆర్‌తో హరీష్ మంతనాలు

**గజ్వేల్,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):**కాళేశ్వరం కమిషన్ నోటీసులపై మామ–అల్లుడు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. కెసిఆర్‌తో ఫామ్‌హౌజ్‌లో భేటీ అయిన హరీష్ రావు సుదీర్ఘ చర్చలు జరిపారు. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, కమిషన్ ముందు కేసీఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా? లేదా ఆరోగ్యం సరిగా లేదు.. రాలేమని తప్పించుకుంటారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ ముందు హాజరు కావాలని, నిజాయితీ నిరూపించుకోవాలని మంత్రులు , కాంగ్రెస్ నేతలు డిమాండ చేస్తున్నారు. జూన్ 5న కెసిఆర్ హాజరు కావాల్సి ఉంది. కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5వ తేది లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాం హౌస్‌లో హరీష్‌రావు భేటీ అయ్యారని అంటున్నారు.



## పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

జైష్–ఎ–మొహమ్మద్, లష్కరే–ఎ–తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు.'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్–ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

## ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొ న్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుం దని తెలిపారు. అదివి బిడ్డల జీవన ప్రమాణా లను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగి ంచాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

## బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఏసీ/నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷–లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి–కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

## తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

## కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో..?

(మొదటి పేజీ తరువాయి)

కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో పైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ది జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## పుష్కరాలకు వెళుతుండగా ప్రమాదం

### • కారు ఆటో ఢీకొని ఇద్దరు మృతి




**కాళేశ్వరం,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వెళుండగా కాటారం టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారిపై కారు, ఆటో ఢీకొన్నాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అయితే, గాయపడిన వారిలో వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిని చిట్యాల మండలంలోని నైన్‌పాక వాసులుగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

## ఈ-డ్రైవ్ పథకం కింద 11వేల బస్సుల పంపిణీ



**న్యూఢిల్లీ,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాన మంత్రి ఈ–డ్రైవ్ పథకంకింద ఆయా రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు జరుగనుంది. వివిధ రాష్ట్రాలకు 11వేల బస్సులను కేంద్రం అందచేయనుంది. ఈ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కేంద్రమంత్రి కుమారస్వామి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్రాలకు పీఎం ఈ–డ్రైవ్ కింద 11వేల ఈ– బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. సుమారు 11వేల ఈ–బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, దిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. పీఎం ఈ–డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ.. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా

**నడికూడ, మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. నడికుడ తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు ఆధ్వర్యంలో నడికుడ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు తాజా మాజీ సర్పంచులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అని చెప్పి గారడి లెక్కలు చెబుతూ బుధవారం గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు రిలీజ్ చేసినవని ప్రకటన చేయడం జరిగిందని, కానీ మీరు చేసింది ఎస్ డి ఎఫ్ నిధులు విడుదల చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు పక్కకు పెట్టి, ఎమ్మెల్యేలు ఎస్డిఎఫ్ నిధులు కేటాయించడం జరిగింది. ఆ నిధులను గ్రామపంచాయతీకి సంబంధాలు లేకుండా ఎమ్మెల్యే కార్యకర్తలు చేయడం జరిగింది. చేసిన ఎస్డిఎఫ్ నిధులను విడుదల చేసి వాటిని గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేసినవని గొప్పలు చెప్పుకోవడం తప్ప మరేం లేదని ఎద్దేవా చేశారు. సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాలను ఎంతో అభివృద్ధి పదంలో నడిపించాలని ఉద్దేశంతో అప్పుడు ఉన్న ప్రభుత్వం జనాభా ప్రతిపాదిక ప్రకారం 12 7 69 గ్రామపంచాయతీలకు నిధుల రూపంలో SFC, FFC నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు రిలీజ్ చేయడం జరిగింది గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు, వీధిలైట్లు ఎల్ఈడి టైమాస్ సెంట్రల్ లైటింగ్ మరియు ట్రాక్టర్ ట్రాలీ కొనుగోలు చేయడం జరిగిందని, సైడ్ డ్రైన్స్ నిర్మించుకోవడం జరిగిందని, వీటితోపాటు గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల కోసం ఈజిఎస్ నిధులు నిధుల నుండి గ్రామ రైతుల కోసం రైతు వేదిక పల్లె ప్రకృతి వనం స్మశానవార్డుగా డంపింగ్ యార్డ్ క్రీడా ప్రాంగణం గ్రామపంచాయతీ భవనం స్కూల్లలో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, ఇంటింటికి ఇంకుడు గుంతలు, మొక్కలు పెంచుట కోసం నర్సరీలు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగిందన్నారు.




ఈజీఎస్ నిధుల నుండి అభివృద్ధి చేయడం జరిగింది CDP నిధుల నుండి ప్రజల త్రాగునీరు అవసరాల కోసం పైపులైన్లు, స్మశాన వాటిక రైతు వేదిక బోర్లు, టాయిలెట్స్ కరెంట్ పోల్స్ గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం CDP నిధులు కేటాయించడం జరిగింది. గ్రామాల్లో ఉన్న పాఠశాలలు అభివృద్ధిలో భాగంగా మన ఊరు మన బడి నిధులు కేటాయించి అభివృద్ధి కోసం కొత్త తరగతి గదులే గాని డైనింగ్ హాల్ వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయించడం జరిగిందని, గత ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించి సర్పంచులతో పనులు కలెక్టర్ ఒత్తిడి తీసుకు వస్తే ఇంత బుద్ధి పనులు చేయాలంటే సర్పంచులు అప్పులు తెచ్చి, బంగారం కుదువ పెట్టి, భూములు తాకట్టు పెట్టి పనులు చేస్తే కొన్ని పెండింగ్ బిల్లులు ఇవ్వాలంటే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 18 నెలల నుండి మా బిల్లులు ఇవ్వకుండా గ్రామాలను పట్టించుకోకుండా బిల్లులు అడగకపోతే ఆ ప్రభుత్వంలో చేసి మేము ఇవ్వమని, శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే అరెస్టులు చేస్తున్నారని ఇది ఎంతవరకు



సమంజసమని ప్రశ్నించారు. అప్పుల పాలై కుటుంబాలు రోడ్డు మీద పడ్డ ఆత్మహత్య చేసుకున్న కనీసం ముఖ్యమంత్రి కానీ, పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్క కనీసం ఇప్పటివరకు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.మాజీ సర్పంచ్ల గురించి మీరు ఏ ఒక్క రోజన్నా ధైర్యం కోసం మేము గీ రోజు ఇస్తామని మీరు ఏ ఒక్క రోజన్నా.., అసెంబ్లీలో గాని ఒక ప్రకటన గాని మీరు ధైర్యంగా ఉండండి ఆత్మహత్యలు చేసుకోవద్దని ఒక ధైర్యాన్ని కానీ భరోసా గాని ఇచ్చారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నిధులు విడుదల చేసే ముందు అదే అధికారులకు తెలియజేశారు. కానీ మీరు గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లు విడుదల చేసిన చెప్పే ధైర్యం లేక పేపర్ ప్రకటన ఇచ్చారని, ఇదేనా ప్రజాపాలన ప్రజాపాలనంటే వార్డ్ మెంబర్ నుండి స్థానిక సర్పంచి ఎంపిటిసి జెడ్పిటిసిలు వీరందరూ ఉన్నప్పుడే ప్రజా పాలన మీరు గ్రామపం చాయతీ ఎలక్షన్ పెట్టక కేంద్రం నుంచి వచ్చే నిధులు కనీసం లక్ష కోట్లు నష్టపోయిన గత మాజీ సర్పంచ్ చేసిన పనులు గ్రామాల్లో ఉన్నది తప్ప మీరు గెలిచిన 18 నుండి ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదని, దయచేసి ఇప్పటికైనా మా కుటుంబాలు తోడుగా పడొద్దు అనుకుంటే మా బిల్లులు వెంటనే రిలీజ్ చేసి గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వెంటనే ఎలక్షన్ పెట్టండి అప్పుడు మీరన్న ప్రజాపాలన నిరూపించుకోవాలని తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు అన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**- అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ**

**ఖానాపూర్, మే 22, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలోని మోడల్ పాఠశాలలో జరిగిన మూడవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు కృత్యాల సాధన ద్వారా విద్యార్థుల నుండి మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, అందుకు నైపుణ్యంతో కూడిన బోధన అవసరమని పేర్కొన్నారు. ఇందుకోసమే ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యం మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ. విద్యార్థులకు ఒత్తిడి లేని వాతావరణం లో మెలకువలు పాటించి బోధన అందిస్తామని వివరించారు. ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరంలో నూతన ఒరవడి సృష్టించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినట్లు భావిస్తూ ఆర్పి లు ఉపాధ్యాయులకు ఏ.ఎం.ఓ తన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్పీలు,ఎమ్మార్సీ సిబ్బందిలు పాల్గొన్నారు.

## ఘోర ప్రమాదం ఆటోను డీ కొట్టిన కారు



**కాటారం, మే 22, (పీసీడబ్ల్యూ న్యూస్):**భూపాలపల్లి జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే చిట్యాల మండలం నైన్పాక గ్రామానికి చెందినవారని ఘటన స్థలంలో ఉన్న వారు తెలిపారు. నైనపాక నుండి కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరలకు వెళ్తుండగా మార్గ మధ్యలో మేడిపల్లి 353 జాతీయ రహదారి కాటారం నుండి వస్తున్న కారు ఆటోను ఢీ కొట్టిందన్నారు. ఇద్దరు మృతి చెందారని చెప్పారు. కార్ కు సంబందించిన పూర్తి విషయాలు ఇంకా తెలియ రాలేదు, ఆరుగురు గాయపడగా వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ కి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

## ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌కు ఘన సన్మానం

**కోరుట్ల మే 22, (పీసీడబ్ల్యూ న్యూస్):**ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ ,డి జి పి నుం డి ప్రశంస పత్రం అందుకున్న ఎస్ ఐ అనిల్ ను కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్రంలో 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లు గా ఎంపిక కాగ అందులో జగిత్యాల జి ల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్ హె చ్ ఓ గా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.క్యూఆర్ కోడ్,సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ఉత్తమ ప్ర తిభ కనబరచి తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఇబ్ర హీంపట్నం ఎస్ ఐ అనిల్ బెస్ట్ ఎస్ హెచ్ ఓ గా అవార్డును,క్యాష్ రివార్డును డిజిపి చేతుల మీదుగా హైదరాబాద్ డీ జీపీ కార్యాలయంలో అందుకోవడం గొ ప్ప విషయం అని కాంగ్రెస్ పార్టీ నాయ కులు అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ ప ల్లి మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబో ద్దిన్ పాషా,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొడిమ్యాల దీపక్ రాజ్ ,యూత్ కాం గ్రెస్ మండల అధ్యక్షు లు నల్లూరి సాగర్,ఎన్ఎస్ యుఐ కార్య దర్శి చీమల రాజు,మాజీ ఎంపీటీసీ తి మ్మని రాములు, కనుక దినేష్ , హరిదా సు,కోరే రాజ్ కుమార్ తదితరులు పా ల్గొన్నారు

## డివిజన్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడమే నా ధ్యేయం

- ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఘనంగా స్వాగతం పలికిన 3వ డివిజన్ కాలనీ అధ్యక్షులు లాలు నాయక్, కార్యదర్శి శ్రీనివాస్ కాలనీవాసులు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్







**హనుమకొండ, మే 22(పీసీడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడమే తన ధ్యేయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం 3వ డివిజన్ KSR కాలనీలో రూ. కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టిన అంతర్గత సిసి రోడ్డును మేయర్ సుధారాణి, కార్పొరేటర్ జన్ను శోభారాణి – అనిల్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు స్థానిక కాలనీ అధ్యక్షులు లాలు నాయక్, కార్యదర్శి శ్రీనివాస్, కాలనీ కమిటీ నాయకులు, కాలనీవాసులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ..మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల లోని ప్రతి బస్తీ/కాలనీలను రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, సైడ్ డ్రైన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ప్రజలు కూడా అధికారులకు సహకరించగలరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న, జన్ను సుధాకర్, జన్ను అరుణాకర్, మరియు మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన

- ఎంపీడీవో అంబటి సునీల్ రాజు



**ఖానాపూర్,మే 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని రాగంపేట గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకై ఎన్నుకున్న విషయం విధితమే. ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుంది. మిగతా గ్రామ కార్యదర్శిలకు సైతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని రాగంపేట గ్రామంలో ఎంపీడీవో అంబటి సునీల్ రాజు గురువారం ఏర్పాటు చేశారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఇంటి నిర్మాణ విధివిధానాలను పరిశీలించారు. గ్రామాల వారీగా ఎన్నుకోబడిన లబ్ధిదారుల సైతం అదే పద్ధతిలో ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు ముందస్తు అవగాహన కార్యక్రమంలో భాగంగా కార్యదర్శులకు అవగాహన కలిగిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఇంజనీరింగ్ అధికారి నవీన, పంచాయతీ కార్యదర్శులు షేక్ అబేదా బేగం, మాలతి, దోమల రజిత, అనిత, పులి స్రవంతి, శ్యామల, సట్ల సుప్రజ, వరుణ్, బాలు, సురేష్, యుగేందర్, సుధాకర్, భరత్ పాటు పలువురు పాల్గొన్నారు.











## కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ప్రకటించాలి

- కాజీపేటను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలి
- ఫాతీమ ఆర్ఓబి, కాజీపేట బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ఏర్పాటు
- వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ, మే 22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు. కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. .ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి అన్నారు. త్వరితగతిన పనులు పూర్తచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావలన్నారు. కాజీపేట ను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ ఆర్ఓబి, కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేఖలు రాసి దులుపుకోవడం కాదు...

- బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి.
- ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి.
- జమ్మికుంట-రైల్వే స్టేషన్ ను "అమృత్ భారత్"లో చేరుస్తాం.
- కరీంనగర్-హసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం.
- రూ.1480 కోట్ల వ్యయమవుతుందని డీపీఆర్ సిద్ధమైంది.
- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా.
- ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి.




**కరీంనగర్,మే22 (పిసిడబ్ల్యూ న్యూస్):** "గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరు. మాటలు కాదు బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగన్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈరోజు దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.దేశవ్యాప్తంగా "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నం... వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ఈరోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషం.మీకు తెలుసు గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బీఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో









సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక ద్రుష్టి పెట్టారు... మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నయ్.మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు. 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినం. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించినం.కరీంనగర్ రైల్వే స్టేషన్ గతానికి, ఇప్పటికీ ఉన్న తేడా చూడండి... రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేసినంక స్టేషన్ రూపురేఖలే మారిపోయినయ్. ఎయిర్ పోర్టును తలపిస్తోంది. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్‌ల ను చూస్తుంటే ముచ్చటేస్తోంది. రాత్రిపూట ఇంకా అందంగా కన్పిస్తోంది. ప్రజలంతా ఇక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారంటే అర్ధం చేసుకోవచ్చు.వాస్తవానికి కరీంనగర్ తోపాటు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ భారత్ పథకంలో చేర్చాలని గతంలో రైల్వే మంత్రిని కోరాం. తొలుత కరీంనగర్ కు ఒప్పుకున్నారు. వచ్చేసారి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ పథకంలో చేర్చుతామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు. ఆ దిశగా క్రుషి చేస్తా. వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించాం. 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోంది. కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో నేను కేంద్ర రైల్వే మంత్రిని కోరాను. సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదు. వారానికి రెండుసార్లు ట్రైన్ నడిపేందుకు అంగీకరించి ఆ మేరకు చర్యలు తీసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా క్రుషి చేస్తాం.

---




## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పట్టుకొని చంపేశారు

**హైదరాబాద్ మే 22 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈరోజు అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ దగ్గర ప్రజా సంఘాలు కలిసి స్వల్పకాలక ధర్నా నిర్వహించారు.మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు 21 -5- 2025 నాడు చత్తీస్గడ్ నారాయణపూర్ అడవుల్లో జరిగిన బూటకు ఎన్కౌంటర్లో చనిపోయాడని ఆయనతో పాటు మరో 28 మంది చనిపోయా రూ ఈ ఎన్కౌంటర్ బూటకం ఆది నాయకత్వంతో చర్చలు జరపాలి కానీ చంపడం అన్యాయం చంపిన వాళ్లను ప్రశంసించడం మెచ్చుకోవడం ఘన విజయం సాధించారనడం అత్యంత విషాదకరం ప్రధానమంత్రి హోం శాఖ మంత్రి స్థాయి వాళ్ళు ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందినంబాల కేశవరావు తదితరుల శవాలను కుటుంబ సభ్యులకు ఇవ్వటానికి అధికారులు నిరాకరిస్తున్నారు శవాలు కూలిపోవాలని ఆలోచిస్తున్నారు అభ్యంతరం చెప్పవలసిన అవసరం ఏమిటి అని అడుగుతున్నాం. ఇప్పటికీ ఆపరేషన్ కగార్ తో 528 మంది చనిపోయారు అన్నిటి పైన న్యాయ విచారణ జరిపించాలి కేశవరావుతో పాటు చనిపోయిన వారి పేర్లను వెంటనే ప్రకటించాలి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం ఫోటోలతో పాటు మీడియాలో ప్రకటించి కుటుంబీకులకు అప్పజెప్పాలిఎన్కౌంటర్ భూటకం మృతదేహాలను గుర్తించి ప్రకటించాలి కుటుంబీకులకు అప్పజెప్పాలి కేశవ శవాన్ని మొదట ఇస్తామని చెప్పి తర్వాత నిరాకరించడం నేరంన్యాయ విచారణ జరిపించాలిపాల్గొన్న వారుపౌర హక్కులసంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ నారాయణ రావు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం రాంబాబు ముత్తయ్య సత్యనా రాయణ ఆంజనేయుల చైతన్య మహిళా సంఘంశ్రీదేవి సత్య ఓయూ రీసెర్చ్ కలర్ ఆజాద్ పూర్వ విద్యార్థుల సంఘం సాంబమూర్తి నార్ల రవి పిడిఎం చంద్రమౌళి వీక్షణం పత్రిక ఎడిటర్ ఎన్ వేణుగో పాల్ విరసం రాముజిసామాజిక తెలంగాణ ఫ్రంట వెన్నపూస పరుశరాజ్ తదితరులు పాల్గొన్నారు

## అమృత్ భారత్ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే

- అమృత్ భారత్ పథకంలో భాగంగా పునరుద్ధరించిన వరంగల్ రైల్వే స్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ



**తొర్రూర్ ప్రతినిధి,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరుద్ధరించబడిన వరంగల్ రైల్వే స్టేషన్‌ను భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. దేశంలోని ప్రధాన రైల్వే స్టేషన్లను ఆధునికీకరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ పథకానికి ఇది ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి రాజా, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి , ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి గారు, స్థానిక ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతనంగా అభివృద్ధి చెందిన స్టేషన్‌ను పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చేపట్టిన అభివృద్ధి చర్యలను ప్రశంసించారు.పునరుద్ధరించబడిన వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆధునిక సదుపాయాలు, శుభ్రత, విస్తృతమైన వాల్క్‌వేస్‌లు, సౌకర్యవంతమైన వేయిటింగ్ హాలులు, పర్యావరణహిత శౌచాలయాలు తదితర ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేయబడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులకు అనుకూలంగా స్టేషన్ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమం అమలవుతున్నదని వారు వెల్లడించారు.



## నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసే వ్యక్తి అరెస్ట్



**హనుమకొండ, మే 22(పీసీడబ్ల్యూ న్యూస్):** వివరాల్లోకి వెళితే సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ముత్యాలమురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వేణు ముద్దుల సతీష్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి అనే వ్యక్తి పల్లగుట్ట స్టేషన్ తాను తాళ్లపల్లి ప్రవీణ్ తో కలిసి నకిలీ బంగారాన్ని నిజమైన బంగారం గా నమ్మిస్తూ ముత్తూట్ మినీ ఫైనాన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాంటి బ్రాంచీలలో బంగారాన్ని తనకబెట్టి వచ్చినటువంటి డబ్బులతో జలసాలు చేస్తున్నారు. ఈ నకిలీ బంగారం గుర్తించడానికి వీలు కాకుండా పైన మందపాటి బంగారం పోతపోయబడి లోపల సీసంతో నింపబడి ఉంటుంది కాబట్టి ఇటువంటి నకిలీ బంగారాన్ని సాధారణ తనిఖీలలో గుర్తించడం కష్టంగా మారడంతో వీరు తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తుండేవారు. కావున ఇట్టి విషయంపై కేసు నమోదు చేసిన సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి వారి టీం తో దీంట్లో ప్రధాన నిందితుడైన తాళ్లపల్లి ప్రవీణ్ ని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించడం జరిగిందని సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మహేందర్ రెడ్డి, క్రైమ్ కానిస్టేబుల్ ప్రభాకర్ లని ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అభినందించారు.

## మావోయిస్టులపై మిల్టీ దాడులను ఆపి శాంతి చర్చలు జరపాలి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**కురవి, మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టులపై ఏకపక్షంగా మిలిటరీ దాడులను ఆపి శాంతి చర్చలు జరపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు కురవి మండల కేంద్రంలోని సుధాకర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక భావజాలాన్ని తుడిచిపెట్టేయాలని దురుద్దేశంతో మావోయిస్టులపై అత్యంత ఆధునిక ఆయుధాలతో ఆపరేషన్ కగార్ పేరుతో ఏకపక్షంగా అనేక మంది మావోయిస్టు అగ్ర నాయకులను ఎన్కౌంటర్ పేరుతో హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, తక్షణమే ఆపరేషన్ కగార్ ఆపివేయాలని, మావోయిస్టులది ఈ దేశంలో శాంతి భద్రతల సమస్య గా చూడకుండా దానిని సామాజిక ఆర్థిక కోణంలో చూసి, మావోయిస్టులు కోరుతున్నట్లుగా శాంతి చర్చలు జరిపి వారిని జనజీవన స్రవంతిలోకి కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

# ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

**● విలేకరుల సమావేశంలో**

**రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్**





**ఖమ్మం, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** దండకారణ్యం నారాయణపూర్, బస్తర్ లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుఏబసవరాజ్ తో పాటు మరో 26 మంది ఎన్కౌంటర్ పైన సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, మేధావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచికంటి భవన్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, మేధావులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ పౌర సమూహం(సిసిఏ)నాయకులు కాకి భాస్కర్, రవి మారుత్, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, తుడుం దెబ్బ నాయకులు రమనాల లక్ష్మయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు సంజీవరావులు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా మావోయిస్టు పార్టీ మేము కాల్పుల విరమణ ప్రకటించాం, శాంతి చర్చలకు రావడానికి సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణలో ఉన్న మావోయిస్టుల మీద యుద్ధం చేయడానికి ఎలా వస్తారని, కచ్చితంగా ఇది ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా చేసిన హత్యలని పేర్కొన్నారు. మధ్య భారతదేశంలో ఉన్న ఖనిజ సంపదంతా బడా కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసులపై దాడులు చేస్తూ చంపేస్తున్నారని విమర్శించారు. భారత్ – పాకిస్తాన్ బోర్డర్ లో ఉండాల్సినటువంటి డ్రోన్లు, పారా మిలిటరీ బలగాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నరమేదాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఈ దేశ ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా ఎన్కౌంటర్ పై స్పందించి మేము విజయం సాధించాం అని గొప్పగా చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులని, మావోయిస్టులని ఎన్కౌంటర్ పేరుతో చంపి వీరత్వం అనుకోవడం చేతకానితనమన్నారు. ఆదివాసులపై నరమేధాన్ని సృష్టించి కర్రెగుట్టలపైన జాతీయజెండాతో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి దేశ పౌరులను కాల్చి చంపితే పట్టుకోవడం చేతకాదు కానీ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేశవ రావును నిర్దాక్షిణ్యంగా పట్టుకొచ్చి చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలన చేస్తున్న ఈ మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, మాస్ లైన్ జిల్లా నాయకులు సి.వై పుల్లయ్య, ఝూన్సీ, న్యూడెమోక్రసీ నాయకులు మోహన్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, జార్జి రెడ్డి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు నరేందర్, అశోక్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఫోరం వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**● 31న హైదరాబాద్లో జరిగే రజతోత్సవ వేడుకలకు జర్నలిస్టులు తరలి రండి**

**● జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి పిలుపు**



**ఖమ్మం మే 22 (పిసిడబ్ల్యూ ప్రతినిధి) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు ఈనెల 31న హైదరాబాద్ లో అట్టహాసంగా జరగనున్నాయి. ప్రచార కార్యక్రమంలో భాగంగా టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం కలెక్టరేట్లో గురువారం ఆవిష్కరించారు. రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి లు మాట్లాడుతూ.. ఈనెల 31న హైదరాబాద్ లో జరగనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాలను నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. 24న ఆర్ టి ఐ కమిషనర్ సీనియర్ జర్నలిస్ట్ పి. వి. శ్రీనివాస్ రావు కు అభినందన సభ ఈ నెల 24న ఆర్ టి ఐ కమిషనర్ సీనియర్ జర్నలిస్ట్ పి. వి. శ్రీనివాస్ రావు కు ఖమ్మంలో ఆత్మీయ అభినందన సభను నిర్వహిస్తున్నామని , ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, వనం నాగయ్య, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్,శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,నరాని సాయి,కెమెరామెన్ల సంఘం పృధ్వీ,గడ్డం సతీష్ శంకర్, నాయకులు వెంకటకృష్ణ, పి సి డబ్ల్యూ నరేష్, పొన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్,వెంపటి నాయుడు,రాజేందర్ రెడ్డి, గిరి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ క్రీడాకారులు...

**● క్రీడాకారులను అభినందించిన మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్...**





**కరీంనగర్,మే22(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు (బాలుర విభాగం) ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్ , శ్రీహన్ ( బాలికల విభాగం) శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరిఖనిలో జరిగిన అండర్ 9 చరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీ వాస్తవ్, శ్రీహాన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్,అకాడమీ బాధ్యులు అభిరామ్, రేవిక్,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర ,శ్రీనిజ,స్వాతి, వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మరోమారు దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**● రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసైన్మెంట్ భూమి లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల సొంత నిధులు అందజేత..**

**● కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం..**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు.పటాన్చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం భూమి అంశంలో నష్టపోతున్న అసైన్మెంట్ భూమి లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు. గ్రామంలో ఆధునిక వసతులతో పాఠశాల నిర్మాణం పూర్తయితే నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందని భావించి సంబంధిత భూమి లబ్ధిదారులతో ఇటీవల చర్చించి... పాఠశాల నిర్మాణానికి భూమి అందించేలా వారిని ఒప్పించారు. ఈ మేరకు గురువారం గ్రామ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం ఆవరణలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో భూమి లబ్ధిదారులు జొన్నాడ మహేష్, జహంగీర్లకు 5 లక్షల రూపాయల చొప్పున..10 లక్షల రూపాయల సొంత నిధులు అందజేశారు. పాఠశాల నిర్మాణానికి భూమి అంతరించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. **కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..** దశాబ్ద కాలంగా తన విజయాల్లో వెన్నెంటిగా నిలుస్తూ ఇటీవల మృతి చెందిన రుద్రారం గ్రామానికి చెందిన కురుమ నరసింహులు కుటుంబానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తోడుగా నిలిచారు. గురువారం రుద్రారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి.. లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటానని అభయహస్తం అందించారు.





# ఆలస్యం అయితే పర్వాలేదు. ముందుగా వెళితే ఎన్ని అనర్థాల్లో చూడండి?

**- విద్యార్థినిల పట్ల మానవత్వాన్ని చాటుకున్న తొర్రూర్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్**

**- తొర్రూరు బస్టాండ్ లో మహబూబాబాద్ బస్సు 10 నిమిషాలు ముందు వెళ్లడంతో చిక్కు పడిన 20 మంది మహిళా ప్రయాణికులు**

**తొర్రూరు ప్రతినిధి, మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పది నిమిషాలు ఆలస్యమైనా భరించుకోగలరు కానీ అదే పది నిమిషాలు ముందుగా వెళితే సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులకు గురవుతారో ఈ విషయాన్ని గమనిస్తే మీకే అర్థమవుతుంది.ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి ముగ్గురు విద్యార్థులు ఏడు 25 వరకు తొర్రూర్ బస్టాండ్ కు చేరుకున్నారు. వేరే కాకుండా మరో 10, 15 మంది ప్రయాణికులు 7:30 కి వెళ్లాల్సిన మహబూబాబాద్ బస్సు 7:20కి వెళ్లిపోవడంతో విద్యార్థులతో సహా మిగతా ప్రయాణికులు ఏమి చేయలేక నిస్సహాయులుగా ఉండిపోవాల్సి వచ్చింది. అందులో ఒక విద్యార్థినికి ఈ ప్రాంతంలో ఎవరూ లేక ఎటు వెళ్లాలో దిక్కులేని పరిస్థితిలో ఏమీ చేయలేక కంట్రోలర్ని తన గమ్యస్థానం చేర్చే విధంగా సహకరించాలని కంట్రోలర్ను కోరింది. ఈ విషయాన్ని తొర్రూర్ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ కు విషయాన్ని విన్నవించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర్ స్వామి కూడా వారిని మహబూబాబాద్ కు తరలించే విషయంలో సహాయపడ్డారు. ఒక విద్యార్థిని బస్టాండ్ లో వదిలి వేయటం సమంజసం కాదని స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ ఎంతో రిస్క్ తీసుకొని వారికి తెలిసిన ఒక ఆటోను మహిళలను మహబూబాబాద్ చేర్చే విధంగా ఆటో డ్రైవర్ తో మాట్లాడి ఆటోలో ఆరు మంది మహిళా ప్రయాణికులను మహబూబాబాద్ కు పంపించారు. సమయానికి విద్యార్థిని వద్ద డబ్బులు లేకపోవడం సెల్ సిగ్నల్ రాకపోవడంతో స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ తన సొంత డబ్బులను విద్యార్థినికి ఇచ్చి ఆటో డ్రైవర్ కు అన్ని రకాల జాగ్రత్తలు తెలిపి రాత్రి8:40కి ఆటోను ఆర్టీసీ బస్టాండ్ నుంచి పంపించడం జరిగింది. మానవత్వాన్ని చాటుకున్న స్టేషన్ మేనేజర్ మల్లికార్జున కు సహకరించిన వారందరికీ విద్యార్థిని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రత్యేక సేవలు

**భూపాలపల్లి, మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం నందు 15-05-2025 నుండి 26-05-2025 వరకు జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా టీజీఎస్ఆర్టిసి, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు అందిస్తుంది. అని వరంగల్ రీజనల్ మేనేజర్. విజయబాను తెలిపారు.సందర్భంగా కాళేశ్వరం వద్ద తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు చేయబడింది. ప్రతిరోజు సుమారు 300 కి పైగా బస్సు ట్రిప్పులు నడుపుతున్నాయి. ఈ బస్సులు హనుమకొండ, భూపాలపల్లి, హైదరాబాద్, ఖమ్మం, తొర్రూర్, నర్సంపేట, మంథని, గోదావరిఖని, మంచిర్యాల, కరీంనగర్, వేములవాడ, తదితర ప్రాంతాలకు, నడుపుతున్నాయి. ప్రతిరోజు సుమారు 40 వేలకి పైగా ప్రయాణికులు రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు. కాళేశ్వరం తాత్కాలికి బస్ స్టేషన్లలో సీనియర్ అధికారులు సూపర్వైజర్లు భద్రత సిబ్బంది కలిపి సుమారు 130 మంది సిబ్బంది 24/7 విధులు నిర్వహిస్తున్నారు. ప్రయాణికులు తమ సొంత వాహనాల్లో కాకుండా ఆర్టీసీ బస్సులను ఉపయోగించుని కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి సన్నిధిలో, జరుగుతున్న సరస్వతి పుష్కరాలు లో స్నానం చేసి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని వరంగల్ రీజినల్ మేనేజర్ విజయ భాను కోరారు.



# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు...

- భాగ్యరెడ్డి వర్మ చరిత్ర అందరూ తెలుసుకోవాలి
- జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- వచ్చే జయంతిలోగా సుడానిధులతో భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ...




**కరీంనగర్,మే22(పీసీడబ్ల్యూ న్యూస్):** దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ మరియు సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, మనకొండూర్ మాజి శాసనసభ్యుడు అరేపల్లి మోహన్ లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జయంతిలోగా సుడా నిధులతో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అదే విధంగా ఐలాండ్ సుందరీకరణకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షుడు కాడే శంకర్, కార్యనిర్వహణ అద్యక్షుడు బొగ్గుల మల్లేశం, మాల జేఏసీ నాయకులు, మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మేడి మహేష్,దండి రవీందర్,దామెర సత్యం జుంజుపల్లి వివేక్, సౌడమల్ల సన్నీ ఎడ్వర్డ్, దార స్వరూప, మెడి అంజయ్య, వెన్నం రాజ మల్లయ్య, గంటల రేణుక, గంటల మహేందర్, మద్దెల రాజేందర్,బూర రేణుక, సంబోధిత లత, యనుమల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో పేదలకు ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

- పటాన్ చెరు పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత..: నీలం మధు ముదిరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదలకు వైద్యం అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆపత్కాలంలో ఆపన్న హస్తంల ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులుతెల్లాపూర్ మున్సిపాలిటీ–టి. శంకర్ (?1,20,000/–)ఇస్నాపూర్ చిట్కుల్ కి చెందిన యాదయ్య మేనల్లుడు కొండాపురం మండలం టెర్పోల్ గ్రామ వాసి టి.అనంతయ్య కు 60,000 వేల రూపాయల,ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామ వాసి కె. పెంటమ్మ కు 32,500 వేల రూపాయలు,పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ వాసి పి సమంత 32,500 వేల రూపాయలు మొత్తం రూపాయలు 2,45,000 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, రుద్రారం మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్ రెడ్డి, ముత్తంగి అశోక్, మధుసూదన్,పాండు యాదవ్, యాదయ్య,%ఎష్ట్ర% వెంకటేష్, ప్రభు, కిట్టు ,రాఘవేంద్ర, మహేష్, గోపాల్, శ్రీనివాస్,అనిల్, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# యువకవి, పాటల రచయితగా రాణిస్తున్న మ్యాదరి సునీల్

**చిట్యాల, మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, జూకల్ గ్రామానికి చెందిన మ్యాదరి రాజమౌళి, శ్రీమతి భారతి దంపతులకు రెండవ సంతానంగా 1987, జూన్ న సునీల్ జన్మించారు.. తండ్రి RMP డాక్టర్గా పనిచేస్తున్నారు. తల్లి కూలి పనులు చేసేది .సునీల్ విద్యాభ్యాసం 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు జూకల్ లో చదువుకున్నారు.. తరువాత తల్లిదండ్రులు బ్రతుకుదెరువుపై పరకాల కు వెళ్లగా, సునీల్ కూడ వారితో వెళ్లి పరకాలలో 9వ తరగతి చదివాడు.. మళ్లీ జూకల్ కు వచ్చి 10వ తరగతి చదివాడు.. ఇంటర్మీడియట్ చిట్యాలలో కాలేజీలో చదివారు..డిగ్రీలో జాయిన్ అయి పాటలు వ్రాయాలని నిశ్చయించుకొని డిగ్రీ మధ్యలోనే ఆపేసారు.సునీల్ ప్రస్తుతం జూకల్ లో వెడ్డింగ్ స్టూడియో నడుపుకుంటూ, ప్రయివేట్ టీవీ చానల్ లో, యూట్యూబ్ చానల్ లో పాటలు వ్రాస్తున్నారు.సునీల్ కు అభిరుచులు జానపద, బతుకమ్మ, ఫోక్, పల్లె, భక్తి, విప్లవ పాటలు ఇలా అనేక కోణాల్లో పాటలు వ్రాయడం ఇష్టమని సునీల్ తన సాహితీప్రస్థానం లో ఇప్పటివరకు 200కు పైగా పాటలు రాయడం జరిగిందని తెలిపారు



# నాంబాల కేశవ రావుకు జోహార్లర్పిస్తూ సాయుధ పోరాటమా, ఓటు పోరాటమా !

- రెండూ నా, ఏది సమతా మార్గం !!

**హైదరాబాద్ మే 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఉద్యమ సోదరులారా ! ఈమధ్యన మాజీ మావోయిస్టు జంపన్న శాంతి చర్చల పేరిట కార్యాచరణ కొనసాగిస్తూ...ఈ దేశం పెట్టుబడిదారీ సమాజంగా మారిపోయినందున పోరాట రూపాలు మారాలని వాదనలు చేస్తూ వస్తున్నాడు. ఈ లోగా రాజ్యం మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావును మరియు పాతిక మంది సహచర కామ్రేడ్స్ ను కేంద్రం బలి తీసుకుంది. ఈ సమయంలో జంపన్న వాదనను బలపరిచే వ్యక్తులు, శక్తులు పెరగవచ్చు. నిజానికి ఏ వ్యక్తి శక్తి సాయిధ పోరాటం చేయాలని కోరుకోడు. దోపిడీని ప్రతిఘటించే క్రమంలో పరిస్థితులు అటువైపు తీసుకెళ్తాయి. దేశ స్వాతంత్రం కోసం గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్... వీరిలో ఎవరి పంథా కరెక్ట్ అనేది ఇదమిత్థంగా చెప్పలేని పరిస్థితి ఉంటుంది. ఉద్యమం దెబ్బలు తింటున్న ఈ క్రమంలో రాళ్లేసేవారు ఉంటారు. శత్రువు మరింత గందరగోళాన్ని పెంచుతుంటాడు. ఇటువంటి సమయంలో పోరాట రూపాలకు సంబంధించి కామ్రేడ్ మారోజు వీరన్న అనుచరుడుగా తన ఆలోచన ఉపయోగ పడుతుందని భావిస్తూ... ఈ ఆర్టికల్ రూపంలో మీ ముందు ఉంచదల్చుకున్నాను. ఒక దేశపు పరిస్థితి, ఉన్నది ఉన్నట్టుగా మరో దేశపు పరిస్థితిని పోలి ఉండదు. అయినప్పుడు రష్యా పంథా, చైనా పంథా అంటూ వాదించేవారు ఈ దేశంలో కులం ఉన్న విషయాన్ని చాలా చిన్నగా చూస్తారు. మన దేశ సమాజం రష్యాలో ఉన్నట్టు సాధారణ పెట్టుబడి గారి సమాజం కాదు, చైనాలో ఉన్నట్టు సాధారణ అర్ధ వలస అర్ధ భూస్వామ్యం కూడా కాదు. నిచ్చెన మెట్ల కుల నియమాలకు అనుగుణంగా... కుల పెట్టుబడిగా మారి మిగతా ప్రపంచానికి భిన్నంగా ఒక వికృత పెట్టుబడిగా రూపుదిద్దుకున్నది. కుల పెట్టుబడికి, సాధారణ పెట్టుబడికి చాలా తేడా వుంటుంది. సాధారణ పెట్టుబడి కున్న కొద్దిపాటి ప్రజాస్వామ్య లక్షణాలు కూడా కుల పెట్టుబడికి ఉండవు. మూడు వేల ఏండ్లుగా ఎక్కింది గుత్తా దిగకుండా ఉండడం కోసం అణగారిన కులాలను తొక్కి పెట్టడానికి ఫాసిస్టు లక్షణాలను సంతరించుకుంది. సాధారణ పెట్టుబడి దారి దేశాలు ఇతర దేశాలలో దోచుకుంటాయి. తమ దేశాలలో మాత్రం ప్రజల పట్ల ప్రజాస్వామికంగా వ్యహరిస్తుంటాయి. మన దేశంలో అట్లా ఉండదు. దేశంలోనే మరిన్ని దేశాలు ఉంటాయి. కుల పెట్టుబడి దేశంలో ఆదివాసీల ప్రాంతాలపై దాడి చేస్తూ ప్రకృతి వనరుల దోపిడి చేస్తుంది. తిరగబడితే తీవ్ర నిర్బంధాలను ప్రయోగిస్తుంది. వెనుకకు తగ్గితే కాళ్ళకింది సంపదలను చేజిక్కించుకుంటుంది. అధికారం బ్రాహ్మణుల చేతుల్లో, సంపద బనియాల చేతుల్లో కేంద్రీకరణ జరుగుతుంది. మిగతా బహుజన కులాలకు ఎంగిలి మెతుకులను విసిరేస్తుంటుంది. దేశంలో వేరువేరు రాష్ట్రాల్లో వేరువేరు ఆర్థిక పరిస్థితిలు ఉంటాయి. దేశ మొత్తం మీద గుజరాత్ రాష్ట్రం పెత్తనం నడుస్తుంది.ఇటువంటి బిన్న పరిస్థితులు ఉన్న మన దేశంలో పోరాట రూపాలు బిన్నంగానే వుంటాయి. మొత్తంగా ఇదొక్కటే పోరాట రూపం అని చెప్పలేని పరిస్థితి ఉంటుంది. ఆయా ప్రాంతాలలో ఆయా పోరాట రూపాలు ఉంటాయి. పార్లమెంటు పందుల దొడ్డి అంటూ పీపుల్స్ వార్, ఎత్తుగడలలో భాగంగా ఎన్నికలు అంటూ జనశక్తి ఆలోచనల్లో ఉన్న పరిమితులను, ఇక బహుజన వాదులు కులానికి సాయుధ పోరాటం అవసరం లేదని, ఓటు ద్వారానే అధికారం అనేదాంట్లో అవకాశ వాదాన్ని గుర్తించాడు. ఈ దేశంలో అసమాన తల కుల వ్యవస్థ నిర్మాణానికి బ్రాహ్మణిజం సామ దాన భేద దండోపాయాలను ఉపయోగించుకున్నదని ...ఏ బల ప్రయోగం జరుగకుండా ఇష్టంగా... ఊరు బయట అంటరాని వాడగా ఎవరు ఉండరు. బలప్రయోగంతో వచ్చిన కులం బలప్రయోగం తోనే నిర్మూలన అవుతుందని వీరన్న భావించాడు. అందుకని కమ్యూనిస్టు పార్టీ, ఎర్రసైన్యం, ప్రజల ఐక్య సంఘటన మూడు ఆయుధాల తప్పనిసరి అన్నాడు. సాయిధ పోరాటమా, పార్లమెంటు పంథానా అనే చర్చ కంటే ప్రధానమైనది ప్రజల్ని కూడగట్టుకోవడం అసలు సమస్య అని చెప్పాడు. ప్రజల బలమైన సంఘటన లేనప్పుడు సాయుధ యుద్ధమే కాదు, ఓటు యుద్ధము కూడా చేయలేమని చెప్పాడు. కాబట్టి కుల సంఘాల నిర్మాణం చేపట్టాడు. వర్గ రహిత సమాజం కోసం వర్గ సంఘాలు, కుల రహిత సమాజం కోసం కుల సంఘాలు తప్పదన్నారు.బూటకమో నాటకమో, చైనాకు భిన్నంగా ఈ దేశంలో ఎన్నికల వ్యవస్థ కూడా ఉంది. ఎన్నికల రంగంలో పోరాటాన్ని గతంలో లాగా సాయుధ పోరాటాన్ని బలపరచడానికి ఎత్తుగడగా కాకుండా ఊ సాంబశివరావు అధ్యక్షతన ఒక ఎన్నికల పార్టీని కూడా పెట్టాలని ఆలోచించాడు. ఎన్నికల పార్టీనీ పెట్టడం అంటే సాయుధ ఉద్యమాన్ని విరమించుకోవడం కాదు. శత్రువు ఏ ఏ రూపాలలో ప్రజలపై యుద్ధం చేస్తున్నాడో కమ్యూనిస్టు పార్టీ ఆయా రూపాలలో శత్రువును ఎదుర్కోవాల్సి ఉందన్నాడు. మహాభారత యుద్ధంలో జూదం నుండి యుద్ధం వరకు, ఎన్ని ప్రక్రియలు ఉంటాయో విప్లవ యుద్ధంలో అన్ని ఉంటాయన్నాడు. ప్రజల్ని గెలిపించడానికి కావలసిన వ్యూహాలన్నీ అమలు చేయాల్సిందే అన్నది వీరన్న ఆలోచన. జనశక్తి మమ్మల్ని బయటకి నెట్టినప్పుడు సుమారు పన్నెండు సాయుధ దళాలు ఉన్న వీరన్న పార్టీ అనతికాలంలోనే ఇరవై సాయుధ దళాలకు పెంచుకుంది. ఎన్నికల రంగంలో యుద్ధం కోసం అణగారిన కులాల ఐక్య దండోరా ఏర్పాటు చేశాడు. కానీ 1999 మే 16న వీరన్నను సీమాంధ్ర పాలన బలి తీసుకోవడం జరిగింది. వెంటనే వచ్చిన ఎన్నికల్లో వీరన్న ఆలోచనలో భాగంగానే మహాజన ఫ్రంట్ ఏర్పడి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది. వీరన్న బతికి వుంటే మహాజన పార్టీ నిర్మాణ మయ్యేది. నేడు దేశ ముఖ చిత్రం వేరుగా వుండేది.మావోయిస్టులను ఎన్నికల రంగంలోకి రావాలని, ఓటు పోరాటం చేయాలనే వారికి నా ప్రశ్న ఏమిటంటే కేంద్రం ఏక పక్షంగా చర్చించేది లేదని తేల్చి చెబుతుంటే మావోయిస్టులు ఏం చేయాలి. లొంగిపోయి బతకాల్నా. ఇప్పటికీ ఎన్నికల రంగంలో ఉన్న ఎర్రజెండా పార్టీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవాలి. పోనీ అది కాదు, వీరేమయిన ఆచరించి ఓ మేరకయినా నిర్మాణం చేయగలిగింద్రా అదీ లేదు. సాయుధరంగంలో తీవ్ర నిర్బంధాలు ఉన్నాయి నిజమే. ఎన్నికల రంగంలో ఏమైనా సుఖంగా వుందా. భౌతిక చావు లేకపోవచ్చు గాని దోపిడి సమాజంతో రాజీ పడలేక మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా చస్తూనే ఉన్నారు. దశాబ్దాలుగా ఆదివాసీలకు అండగా ఉన్న అన్నలను సిద్ధాంతాల పేరిట, పెట్టుబడి సంబంధాల పేరిట గందరగోళం సృష్టించడం వారికి నష్టం చేయడమే అవుతుంది. వారి నిర్ణయం వారికే వదిలేయడం దేశానికి మంచిది. బయట ఉన్నవారు చిత్తశుద్ధితో ఎన్నికల యుద్ధరంగంలో పనిచేస్తే మంచిది. నా వరకు నేను ఈ అవగాహనలో భాగంగానే గద్దర్ అన్నతో కలిసి బిఎల్ఎఫ్ ను బలపరిచాను. ఎన్నికల్లో పోటీ చేశాను. సిపిఎం పార్టీ మధ్యలోనే కాడి వదిలేసింది. ఇక నేను నాకున్న భౌతిక పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ చేసే శక్తి కోల్పోయి ఆమరణ దీక్ష పోరాట రూపాన్ని తీసుకున్నాను. దీంట్లో ను ప్రమాదాలుంటాయి. పదేండ్లు బీపీ, షుగర్, ఇప్పుడు నా వయస్సు 54 సం,,లు. “జీనా హై తో మర్నా సీఖో, కదం కదం పర్ లడ్నా శీఖో” అన్నే నినాదాన్ని ఆయుధంగా తీసుకున్నవాళ్ళం. ప్రస్తుతం దేశంలో ఎన్నికల రంగంలో ఉన్న పార్టీలు ఎలా నిలబడాలో తెలియక తలలు పట్టుకుంటున్నాయి. దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. కుల పెట్టుబడి, ఈ దేశ అత్యున్నత సభ పార్లమెంటులోకి పందులనే కాదు తమ వేట కుక్కలతో, నక్కలతో, రాబందులతో నింపేసింది. వాటిని తరిమేయ గలిగితే అదే కదా విప్లవం. కమ్యూనిస్టు పార్టీలు, బీసీ, బహుజన పార్టీలన్నీ ప్రజల మనసు గెలుచుకునే పోరాట రూపాలు ఏవైనా స్వీకరించాలి. పాలక పార్టీ ఇచ్చే ఓటుకు నోటు చిత్తుకాగితం కావాలి. మద్యం మురికి నీరు కావాలి. ఓటును గెలుచుకునే వ్యూహాలు రచించుకోవాలి. మేమెంత మందిమో మాకంత వాటా సూత్రం ఇరుసుగా ఎన్నికల యుద్ధంలో తలపడాలి. – **ఉద్యమాభి వందనాలతో... బత్తుల సిద్దేశ్వర పటేల్ బీసీ ఆజాది**



# తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు

**నర్సంపేట, మే 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు మాట్లాడుతూ రబీ సీజన్లో పండిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నదని వెంటనే జాబితాన్ని నివారించాలని కోరారు. జిల్లాలో లక్ష పదివేల ఎకరాల వరి పంట పండగ సుమారుగా 270000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి వస్తుందని కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఖరీద్ చేసింది లక్ష టన్నులు మాత్రమే చేసిందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలు సరైన మౌలిక సౌకర్యాలు లేక



కాంటాలు సరిపోను లేకపోవడం కాంటబెట్టిన ధాన్యాన్ని సరైన సమయంలో మిల్లుకు ట్రాన్స్పోర్ట్ చేసే సౌకర్యం లేకపోవడం వలన దాదాపుగా నెల నుంచి దాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించింది లక్ష 15 వేల మెట్రిక్ టన్నులు మాత్రమేనని అన్నారు గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యము తడిసి ముద్దయిందని కొంతమంది రైతుల ధాన్యం కుప్పలు వరద నేటితో కొట్టుకపోయయని అని అన్నారు మంత్రులు తడిసిన ధాన్యాన్ని ఖరీద్ చేస్తామని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయి అధికారులు రైతాంగానికి భరోసా కల్పించుటలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దానివలన రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు కావున కలెక్టర్ కిందిస్థాయి అధికారులకు తగు సూచనలు చేసి రైతాంగంలో మనో నిబ్బరం కల్పించాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా నాయకులు ముంజల సాయిలు కోడెం రమేష్ పాత్కాల సుధాకర్ పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాద్ జిల్లా, మే22(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, సంబధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్యస్థానంలోనే





ఉండాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మండల కేంద్రం, గ్రామ స్థాయిలో ఎలాంటి పరిస్థితలైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉండన్నారు.జిల్లాలో గత ఏడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, మిగిలిన కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోళ్లు చేసి రవాణా వేగంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లా స్థాయి అధికారులను ధాన్యం కొనుగోళ్లు, రవాణాపై ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలని, గ్రామ, మున్సిపల్ పరిధిలలో పక్కా సమాచారం సేకరించాలని అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల్లో భాగంగా జిల్లాలో (41) నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సెగ్రిజేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, ఏంపిడిఓలు, తహసిల్దార్లు, ఉన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

- భాగ్యరెడ్డి వర్మ చరిత్ర అందరూ తెలుసుకోవాలి
- జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.
- వచ్చే జయంతిలోగా సుడానిధుల తో భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహం ఏర్పాటు.

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి మే 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ మరియు సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, మనకొండూర్ మాజి శాసనసభ్యుడు అరేపల్లి మోహన్ లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి



అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జయంతిలోగా సుడా నిధులతో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అదే విధంగా ఐలాండ్ సుందరీకరణకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షుడు కాడె శంకర్, కార్యనిర్వహణ అధ్యక్షుడు బొగ్గుల మల్లేశం, మాల జేఏసీ నాయకులు, మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మేడి అంజయ్య, మేడి మహేష్,దండి రవీందర్,దామెర సత్యం జుంజుపల్లి వివేక్, సౌడమల్ల సన్నీ ఎడ్వర్డ్, దార స్వరూప, మెడి అంజయ్య, వెన్నం రాజ మల్లయ్య, గంటల రేణుక, గంటల మహేందర్, మద్దెల రాజేందర్,బూర రేణుక, సంబోధిత లత, యనుమల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో మిస్సయిన బ్యాగును ప్యాసింజర్‌కు అప్పగించిన స్టేషన్ మేనేజర్.

**తొర్రూరు ప్రతినిధి,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో ఒక మహిళ తన బ్యాగును మహబూబాబాద్ బస్సులో సీటు పెట్టుకుని వాష్ రూమ్ వెళ్లి వచ్చే సమయానికి బస్సు వెళ్లిపోవడం జరిగింది. సదరు మహిళ బస్టాండ్ లో ఉన్న కంట్రోలర్ మరియు స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ కు విషయాన్ని విన్నవించడంతో మహబూబాబాద్ కి వెళ్తున్న బస్సు నెంబర్ ఆధారంగా కండక్టర్ కు ఫోన్ చేసి మరో బస్సు ద్వారా తొర్రూర్ బస్టాండ్ తీసుకురావడం జరిగింది. తొర్రూర్ నుండి మహబూబాబాద్ కి వెళ్తున్న మహిళ తన విలువైన వస్తువులు సెల్ఫోన్ కూడా బ్యాగులోనే ఉంచి పక్క సీట్లో కూర్చున్న మహిళకు చెప్పినప్పటికీ కూడా ఆ మహిళ బస్సును ఆపకపోవడంతో ఇదంతా జరిగింది. మరో బస్సులో వచ్చిన




విలువైన బ్యాగును సదర్ మహిళలకు తొర్రూర్ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ తో కంట్రోలర్ కూడా ఆ బ్యాగులు మహిళలకు అప్పగించారు. మహిళ బ్యాగులు అందుకొని సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదే బస్సులో మహిళను మహబూబాబాద్ కు పంపించారు.

## పలు వివాహా, నిఖా వేడుకలకు హాజరైన గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**గద్వాల మే 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** పలు వివాహా మరియు నిఖా వేడుకలకు హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఈరోజు గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు... అదే విధంగా,మల్దకల్ మండలం ఎలకూర్ గ్రామంలో జరిగిన నిఖా వేడుకకు హాజరయ్యారు.వీరి వెంట,నూర్ పాషా,డి.శేఖర్ నాయుడు,ఎస్.రాము నాయుడు,శ్రీ రాములు,కొళాయి భాస్కర్, కంగారు తిమ్మప్ప,నల్లగట్టు రాముడు, కామేష్,ఉన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్

- గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి



**నర్సింహులపేట మే 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చొరవతో.. భూమి పూజ, శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, పిఆర్ ఏఈ సుగుణాకర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మాజీ సర్పంచ్ బేతమల వెంకన్న, గుండ గాని వెంకన్న, కార్యదర్శి సాయిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ ఉత్సవాలకు మండల అధికారులకు ఆహ్వానం...

**రామన్నపేట మే 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈనెల 23,24 తేదీలలో జరిగే తృతీయ బొడ్రాయి పండుగ ఉత్సవాల సందర్భంగా హాజరు కావాల్సిందిగా మండల తహసిల్దార్, ఎంపీడిఓ, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్-ఇన్స్పెక్టర్ లకు ఆహ్వాన పత్రిక అందించారు. గ్రామ నాయకులు తాజా మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, శంబాల వెంకటేశం, ఏనుగు కృష్ణారెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి, చిల్ల వెంకటయ్య, పొట్ట కృష్ణ, బాతుక సైదులు, భీమగాని సురేష్, జవ్వాజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాస్ గౌడ్‌ని పరామర్శించిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు

**రామన్నపేట మే 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు విషయం తెలుసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) నాగోల్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు

## మృతుని కుటుంబానికి బొత్త ఫౌండేషన్ బియ్యం అందజేత

**యాదాద్రి మే 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు గ్రామానికి చెందిన నాగాయపల్లి బాలరాజు మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు నాగాయపల్లి బిక్షపతికి అందజేశారు. గంధ మల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శగరాజు, నాగాయపల్లి శంకరయ్య, జూపల్లి రవి, నాగాయపల్లి చంద్రయ్య, కూతురు లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ఏది చిన్న యుద్ధం....ఎవరు గొప్ప ఖర్గేజీ

- 9/11 దాడులు జరిగితే 10 ఏళ్లదాకా అమెరికా ఏమీ చేయలేకపోయింది
- పెహల్గాం ఘటనకు 15 రోజుల్లోనే భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది
- పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలన్నింటినీ ధ్వంసం చేసింది
- రాహుల్ గాంధీవి దేశ ద్రోహ వ్యాఖ్యలు
- పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ ట్రెండింగ్ లో ఉండటమే నిదర్శనం
- హిందూ ఏక్తా యాత్ర చేస్తున్నప్పుడే నాకు గుండెపోటు వచ్చింది
- అమ్మవారే నాకు పునర్జన్మనిచ్చింది
- ఈ బోనస్ జీవితమంతా కాషాయ జెండా, సనాతన ధర్మం, దేశం కోసమే
- దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకే హిందూ ఏక్తా యాత్ర
- గడప లోపలే మనకు కులం...గడప దాటితే మనమంతా హిందువులం
- వర్షాన్ని లెక్క చేయకుండా హిందూ ఏక్తా యాత్రకు తరలివచ్చిన భారీ జనసందోహమే నిదర్శనం
- హిందూ ఏక్తా యాత్రలో చెలరేగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వేలాదిగా తరలివచ్చిన కాషాయ సైనికులు
- ప్రజలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేసిన కేంద్రమంత్రి







**కరీంనగర్ జిల్లా మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** "పాకిస్తాన్ పై చిన్నపాటి యుద్ధమే జరిగిందని భారత సైన్యం పోరాటాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అడుగుతున్నా.... అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే... 10 ఏళ్ల దాకా అగ్రరాజ్యం ఏమీ చేయలేకపోయింది. 10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది. కానీ పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే. మన ప్రధాని మోదీ.. ఎవరు గొప్ప?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. "పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్దమో ఖర్గే సమాధానం చెప్పాలి."అని సవాల్ విసిరారు. రాఫెల్ విమానాలు, భారత సైన్యం పోరాటాలపై రాహుల్ గాంధీ చులకనగా మాట్లాడుతున్నారని దుయబట్టారు. అందుకే రాహుల్ గాంధీకి భారతదేశంలో కంటే పాకిస్తాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారని అన్నారు. పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే ఇందుకు నిదర్శమన్నారు.ఇంత భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా తరలివచ్చిన మీ అందరికీ హ్యాట్సాఫ్. మీ ఉత్సాహం, ఆవేశం, జోష్ చూస్తుంటే సంతోషం పట్టలేకపోతున్నా. నాలో రక్తం ఉరకలేస్తోంది...రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తా. కరీంనగర్ లో ఏక్తా యాత్ర ప్రారంభిస్తే నన్ను హిందూ పిచ్చోడని హేళన చేశారు. ఏక్తా యాత్ర రోజే పోటీ యాత్రలు పెట్టి విచ్చిన్నం చేయాలని చూశారు. ఈరోజు బండి సంజయ్ చాలా అద్రుష్టవంతుడు. తరలివచ్చిన ఈ జనాన్ని చూస్తుంటే ఎందాకైనా పోరాడాలన్పిస్తోంది. గతంలో ఇదే హిందూ ఏక్తా యాత్ర చేస్తుంటే నాకు గుండెపోటు వచ్చింది. పూర్తి స్రృహ కోల్పోయే ముందు నాకు మళ్లీ ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నా. ఎందుకంటే ఇక నా జీవితాన్ని హిందుత్వం, సనాతన ధర్మం కోసమే బతుకుతానని మొక్కిన. అమ్మవారు కరుణించి మళ్లీ నాకు పునర్జన్మనిచ్చింది. అందుకే నా బోనస్ జీవితమంతా కాషాయ జెండా, సనాతన ధర్మం కోసమే. అందుకే పాతబస్తీ వెళ్లి సభ పెట్టి కాషాయ జెండా సత్తా చూపిన. పెహల్గాం ఘటన తరువాత హిందువుల్లో ఐక్యతగా ఉండాలనే ఆలోచన వచ్చింది. మతం పేరు అడిగి బట్టలిప్పి హిందువని తెలిశాకే చంపేశారు. అప్పుడు మోదీ ఏం చేశారో చూశారో తెలుసు కదా?. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి ఆ ఉగ్రవాదులకు నా అన్న వాళ్లు లేకుండా చేసిన సైన్యం మనది. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాం.అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే... 10 ఏళ్ల దాకా ఏమీ చేయలేదు. 10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది. కానీ పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే. పాకిస్తాన్ పై యుద్ధం చిన్నదని తక్కువ చేసిన మల్లికార్జున్ ఖర్గేను సవాల్ చేస్తున్నా. పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా?. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా. 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్దమో ఖర్గే సమాధానం చెప్పాలి. యుద్దంలో ఎన్ని మన రాఫెల్ విమానాలు ఎన్ని ధ్వంసమయ్యాయో లెక్క చెప్పాలని రాహుల్ గాంధీ మాట్లాడటం సిగ్గుచేటు. మన సైన్య శౌర్య పరాక్రమాలను పొగడాల్సింది పోయి తక్కువ చేసి చూపుతారా?. రాహుల్ గాంధీకి భారత దేశంలో కంటే పాకిస్థాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారట. పాకిస్థాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే నిదర్శనం.ట్రంప్ కు భయపడి మోదీ యుద్ధం ఆపేసిండని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు. కాంగ్రెస్ హయాంలో యుద్ధం జరిగితే పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేసినప్పుడు పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలి. మన దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయుల్ని దేశమంతటా ఏరివేస్తుంటే మీరెందుకు సైలెంట్ గా ఉన్నరు?.వాళ్లకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు అందించి సబ్సిడీలు ఇచ్చింది నిజం కాదా?. మీకు నిజంగా దేశభక్తి ఉంటే అక్రమంగా ఉంటున్న రోహింగ్యాలను, విదేశీయుల్ని బయటకు పంపే దమ్ముందా?. లేనిపక్షంలో వాళ్లను పంపివ్వబోం, రేషన్ కార్డులిస్తాం అని కేంద్రానికి లేఖ రాస్తారా?. వాళ్లను ఎట్లా పంపించాలో, ఎలాంటి చర్యలు తీసుకోవాలో కేంద్రం చూసుకుంటుంది.ఎన్నాళ్లు బతికామన్నది కాదు.... బతికినన్నాళ్లు ఏం చేశామన్నదే ముఖ్యం. భారత్ ఉఫ్ మని ఊదితే పాకిస్తాన్ ఖతమైపోతది. యుద్ధం ఆగిపోలేదు... పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించినన్నాళ్లు యుద్ధం చేస్తూనే ఉంటాం. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు. నరేంద్రమోదీ లాంటి మహానుభావుడికి సంఘీభావం తెలపండి. భారత సైన్యానికి బాసటగా నిలవండి. కొంచెం వర్షం పడగానే మనం తడవకుండా దాచుకుంటాం... కానీ సరిహద్దుల్లో మంచు, వాన, ఎండ, చలికి వెరవకుండా పోరాడుతున్న సైనికులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా.హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న కుహానా లౌకిక వాదులకు వార్నింగ్ ఇవ్వడానికే హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నాం. గడప లోపలే మన కులం... గడప దాటితే మనమంతా హిందువులం. దీనికి నిదర్శనమే ఏక్తా యాత్ర. భారీ వర్షాన్ని లెక్క చేయకుండా తరలివచ్చిన ప్రజలందరికీ హ్యాట్సాఫ్. ఆపరేషన్ సింధూర్ లో మహిళా సైనికుల చూపిన వీరోచిత పోరాటాలు భేష్. భార్య ముందు భర్తను, పిల్లల ముందు తండ్రిని, తల్లి ముందు కొడుకును పెహల్గాంలో ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపారు. అందుకే పాకిస్తాన్ పై దాడి చేసి నరేంద్రమోదీ భారత్ సైన్యం సత్తాను చాటి చెప్పారు. భారత సైన్యానికి సంఘీభావంగా, నరేంద్రమోదీకి మద్దతుగా హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని కొనసాగిద్దాం.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుంది

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి








**పరకాల,మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండల కేంద్రంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుగొండ,సంగెం మండలాల మరియు 15,16,17 డివిజన్ల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ,భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు

- సీఎస్కే విల్లాస్ ఏకగ్రీవ నూతన కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు
- భాజపా పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ పటేల్



**షాద్ నగర్, మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎస్కే కాలనీ అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రద్ధాభి వందన కార్యక్రమంలో షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ ను సన్మానించిన కమిటీకి మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని షాద్ నగర్ భాజపా పట్టణ అధ్యక్షుడు కురముని హరి భూషణ్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బంటారం మహేష్ గౌడ్ నాయకత్వంలోని నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ, కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం మాకు ఎంతో ఆనందం కలిగించింది. పరిగి రోడ్డునుంచి సీఎస్కే రోడ్డుకు రూ. 5 కోట్లు మంజూరు చేయడం అభివృద్ధి దిశగా చేపట్టిన గొప్ప చర్యగా మేము అభినందిస్తున్నాం. కాలనీవాసులందరూ ఏకతాటిపై చేరి అభివృద్ధి పథంలో కలిసి నడవాలని చేసిన పిలుపు అత్యంత స్ఫూర్తిదాయకం మీ సందేశాన్ని గౌరవంగా స్వీకరించి, అందరం కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని, గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసాడు. అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని రాజకీయాలకతీతంగా నడుపుతూ, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తున్న మీ విధానం అభినందనీయం. "అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్ కమిటీ షాద్నగర్ పట్టణంలోని అన్ని కాలనీలకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆశిస్తూ, నూతన కమిటీ సభ్యులకు మా హృదయ పూర్వక శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ షాద్నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దాన కార్యక్రమం

**కమాన్ పూర్:మే 22(పిసిడబ్ల్యూ న్యూస్):** లైన్స్ క్లబ్,కమాన్ పూర్ సదాసయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కీర్తిశేషులు పెరటి రాజిరెడ్డి సంస్మరణ సంతాప సమావేశము కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో నిర్వహించి రాజి రెడ్డి కుటుంబ సభ్యులు రాజిరెడ్డి గారి నేత్రాలను దానము చేసి ఇద్దరు చూపు లేని అందులకు చుపు వచ్చే విధముగా కృషిచేసిన కీర్తిశేషులు రాజి రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించి ధన్యవాదాలు తెలియడం జరిగినది.చనిపోయిన తర్వాత శరీరాన్ని కాల్చి బూడిద చేసే బదులు ఆ బాడీని మెడికల్ కాలేజీకి ఇచ్చినట్లయితే ఆ అవయవాలు ఎంతోమందికి ఎన్నో రోకాలుగా ప్రాణం పోస్తాయని దాదాపు ఇప్పటివరకు తమ సంస్థ 20 బాడీల వరకు మెడికల్ కాలేజీలకు అప్పజెప్పడం జరిగిందన్నారు సదాసయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సలహాదారు రిటైర్డ్ జీఎం రమేష్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అదేవిధంగా ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు రాజిరెడ్డి వియ్యంకులు మాజీ సింగల్ విండో మంథని అధ్యక్షులు మార్కెట్ కమిటీ మంథని మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి కమాన్పూర్ సింగిల్విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు విజయేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మూల సరోజన ఆకుల రాజబాబు పురుషోత్తం రెడ్డి మేడ గోని రాజమౌళి గౌడ్ కీర్తిశేషులు రాసి రెడ్డి బంధువులు,మిత్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులర్పించి ఆత్మశాంతికై మౌనం పాటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుని ప్రార్థించడం జరిగిందన్నారు..

